RNI-TELTEL/2017/72695

7 నవంబర్ 2022

# శుభ తెలంగాణ

సోమవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :249

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను...

శుభ తెలంగాణ దిన పత్రిక లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.8142325167

# మునుగోడులో టీఆర్ఎస్ విజయభేరి

## ఘోర పరాజయం చెందిన బీజేపీ,కాంగ్రెస్

-2లో..





- ముగిసిన మునుగోడు ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు
- మొత్తం 15 రౌండ్ల పాటు ఓట్ల లెక్కింపు
- 10,309 ఓట్ల తేడాతో కూసుకుంట్ల గెలుపు
- మునుగోడులో టీఆర్ఎస్ విజయభేరి
- ఓటమిపాలైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు శుభ తెలంగాణ):** మునుగోడులో గడ్డపై టీఆర్ఎస్ జెండా రెపరెపలాడింది.కారు పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఘన విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై 10,341 ఓట్ల తేడాతో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపొందారు. తొలి రౌండ్ నుంచి నెక్ టు నెట్ ఫైట్ బీజేపీ, టీఆర్ఎస్ మధ్య నడిచింది. రౌండ్ రౌండ్ కు నువ్వా..నేనా అన్నట్టు పోరు సాగింది. దాదాపు 10 రౌండ్ల వరకు స్వల్ప మెజార్టీతో కనిపించిన కారు పార్టీ..11వ రౌండ్ నుంచి స్పష్టమైన మెజార్టీ ప్రదర్శించింది. రెండు, మూడు, 15వ రౌండ్లలో మాత్రమే కమలం పార్టీ ముందంజలో నిలిచింది. మిగతా అన్ని రౌండ్లలో కారు దూసుకుపోయింది. ఫలితంగా బైపోల్ లో అధికార పార్టీ విక్టరీ కొట్టింది. బీజేపీ రెండో స్థానానికి పరిమితమైంది. బైపోల్ లో 2లక్షల 25వేల 192 ఓట్లు పోలయ్యాయి. వీటిలో ప్రతిపక్షాలన్నింటికి లక్షా 28వేలకు పైగా ఓట్లు పోలయ్యాయి. వీటిలో బీజేపీకి 86వేల 485 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ తప్ప మిగితా పార్టీలన్నింటికి కలిపి 42వేల 109 ఓట్లు పోలయ్యాయి. కూసుకుంట్లకు 42.89 శాతం ఓట్లు పోలయ్యాయి.

## మునుగోడును అభివృద్ధి చేస్తా



**హైదరాబాద్ :** ఉప ఎన్నికలో తనను గెలిపించిన మునుగోడు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సారథ్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. తన గెలుపు కోసం పని చేసిన వారందరికీ, వామపక్ష నేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఎన్నికలో

వివరాలు 2లో..

## కేసీఆర్ 15 రోజుల్లో హామీలు నెరవేర్చాలి

- ఒక్క రాజగోపాల్ రెడ్డిని ఎదుర్కోవడానికి 16 మంది మంత్రులు, 86 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పని చేశారు: బండి సంజయ్
- మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఓటమి
- బండి సంజయ్ ప్రెస్ మీట్
- టీఆర్ఎస్ నేతలు విర్రవీగుతున్నారని విమర్శలు



వివరాలు 2లో..

## మునుగోడులో గెలిచింది కూడా ఓ గెలుపేనా?

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు ఉప ఎన్నిక ఫలితం వెలువడిన నేపథ్యంలో, వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శనాత్మకంగా స్పందించారు. ప్రజాస్వామ్యాన్ని మానభంగం చేసి, హత్య చేసి, గెలిచామని సంబరాలు చేసుకోవడానికి సిగ్గుండాలి కేసీఆర్ గారూ! అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఊరికో ఎమ్మెల్యేను పెట్టి, మండలానికి ముగ్గురు మంత్రులను పెట్టి... మద్యం, మనీ పంచి, అధికారాన్ని దుర్వినియోగం

వివరాలు 2లో..





## బీజేపీ ఢిల్లీ బాసులకు చెంపపెట్టులాంటి తీర్పు

### ఇచ్చిన మాటకు కట్టుబడి మునుగోడు నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటాను: కేటీఆర్

- నియోజకవర్గంలో పెండింగ్ పనులు పూర్తిచేస్తామని వెల్లడి
- మునుగోడులో టీఆర్ఎస్ విజయభేరి
- విజేతగా నిలిచిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
- మునుగోడు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన కేటీఆర్
- ఉప ఎన్నికను బలవంతంగా రుద్దారని విమర్శలు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** : మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి 10 వేలకు పైగా మెజారిటీతో విజేతగా అవతరించారు. ఈ విజయం అనంతరం టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. టీఆర్ ఎస్ అభ్యర్థిని గెలిపించిన మునుగోడు ప్రజానీకానికి హృద యపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా మని వెల్లడించా రు. మునుగోడులో ఆత్మగౌరవానికి, అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో తమతో కలిసి నడిచిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశి వరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఇతర వామ పక్ష నేతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని వివరించారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత వచ్చిన హుజూర్ నగర్, నాగార్జున సాగర్, మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజలు టీఆర్ఎస్ కే పట్టం కట్టారని కేటీఆర్ పేర్కొన్నారు. మునుగోడు విజయం అనంతరం నల్గొండ జిల్లాల్లో మొత్తం 12 అసెంబ్లీ స్థానాలు టీఆంాఎస్ వశమయ్యాయని తెలిపారు. నల్గొండ ప్రజలు

వివరాలు 2లో..

## దేశ రాజకీయాల్లో మార్పునకు ఇది నాంది

- మునుగోడు ఉప ఎన్నికలో కూసుకుంట్ల గెలుపు
- మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు
- తెలంగాణ ప్రజలు తమవైపే ఉన్నారని వెల్లడి
- బీజేపీ అహంకారాన్ని మునుగోడు ఓటర్లు అణచివేశారంటూ వ్యాఖ్యలు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగో డు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలిచిన అనం తరం మంత్రి హరీశ్ రావు స్పందించారు. సీఎం కేసీఆర్ నాయకత్వం లో దేశ రాజకీయాల్లో మార్పునకు ఈ ఫలి తం నాంది పలికిందని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజానీకం ఎవరి పక్షాన ఉందో ఈ ఉప ఎన్నిక ద్వారా స్పష్టమైందని అన్నారు. మునుగోడు ప్రజలు బీజేపీ కుట్రలను ఛేదించారని

వివరాలు 2లో..



## నైతిక విజయం నాదే



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నానని బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు. అయితే బై పోల్ లో నైతిక విజయం తనదేనని స్పష్టం చేశారు. పోలింగ్ జరిగే సమయం (నవంబరు 3) దాకా టీఆర్ఎస్ కు చెందిన 100 మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కౌరవ సైన్యం మునుగోడు ప్రజలను ప్రలోభాలకు గురి చేసిందని మండిపడ్డారు. వాస్తవానికి అక్టోబరు 31వ తేదీ సాయంత్రం వరకు బీజేపీ ముందంజలో ఉందని గుర్తు చేశారు. నవంబరు 1 తర్వాత ఇక్కడికి వచ్చిన టీఆర్ఎస్ నేతలు భయానక వాతావరణాన్ని సృష్టించి బీజేపీ కార్యకర్తలను బెదిరించారని ఆరోపించారు. తన ఒక్కడిని ఓడగొట్టేందుకు టీఆర్ఎస్ కౌరవ సైన్యం మొత్తం మునుగోడుకు వచ్చిందన్నారు. దేశ చరిత్రలో ఎన్నికల మధ్యలో ఒక రిటర్నింగ్ ఆఫీసర్ ను సస్పెండ్ చేయడం మొట్టమొదటిసారిగా మునుగోడులోనే జరిగిందని చెప్పారు.

వివరాలు 2లో..

## కేసీఆర్ పై ఉన్న నమ్మకానికి మునుగోడు గెలుపే నిదర్శనం

**నల్గొండ(శుభ తెలంగాణ):** మునుగో డులో టీఆర్ఎస్ గెలుపు రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ పై ఉన్న నమ్మకానికి నిదర్శన మని మంత్రి జగదీ శ్ రెడ్డి అన్నారు. మునుగోడు ఉప ఎన్నిక ఫలితాల తర్వాత మంత్రి మాట్లాడారు. బీఆర్ఎస్



వివరాలు 2లో..

## టీఆర్ఎస్ కు ప్రత్యమ్నాయం బీజేపీయే

**హైదరాబాద్(శుభతెలంగాణ):** మునుగోడు ఉప ఎన్నిక ఫలితంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ఖతం అయినట్లేనని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఆరోపిం చారు. మునుగోడు ఉప ఎన్నిక ఫలితాల అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజా తీర్పును గౌరవిస్తామని,



వివరాలు 2లో..

# రాజగోపాల్ రెడ్డిని ఓడించిన మునుగోడు ప్రజలకు కృతజ్ఞతలు: సీపీఐ, సీపీఎం

**హైదరాబాద్** : రాజగోపాల్ రెడ్డిని ఓడించిన మునుగోడు ప్రజలకు కృతజ్ఞతలు: సీపీఐ, సీపీఎం

నల్లగొండ: కాంట్రాక్టుల కోసం కాంగ్రెస్ పార్టీని మోసం చేసి బీజేపీకి అమ్ముడుపోయిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఓడించిన మునుగోడు ప్రజలకు వామపక్ష పార్టీలైన సీపీఐ, సీపీఎం కృతజ్ఞతలు తెలిపాయి. రాజగోపాల్‌రెడ్డి బీజేపీకి అమ్ముడుపోయి.. కమ్యూనిస్టులు అమ్ముడు పోయారంటూ వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని సీపీఐ, సీపీఎం పార్టీల నల్లగొండ జిల్లా కార్యదర్శులు నెల్లికంటి సత్యం, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి విమర్శించారు. పదవులు, కాంట్రాక్టుల కోసం అధికార పార్టీల్లోకి పోవడం కమ్యూనిస్టుల చరిత్రలోనే లేదని వారు తెలిపారు. రాజకీయ భిక్షపెట్టిన కాంగ్రెస్‌ను వదిలి, కాసుల కోసం కాషాయం కండువా కప్పుకున్న రాజగోపాల్‌రెడ్డికి కమ్యూనిస్టుల గురించి మాట్లాడే నైతిక హక్కే లేదని వారు మండిపడ్డారు. 2018లో తాము రాజగోపాల్‌రెడ్డికి మద్దతిచ్చి గెలిపించినా రాజకీయంగా ఎక్కడా కలుపుకుపోలేదని విమర్శించారు. రాజగోపాల్‌రెడ్డి మునుగోడు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎన్నడూ ప్రయత్నం చెయ్యలేదని ఆరోపించారు. దేశంలో రైతు, కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న బీజేపీలో చేరి ఆ పార్టీ కుట్రలో భాగం పంచుకున్నందుకే తాము టీఆర్‌ఎస్‌ను బలపర్చి రాజగోపాల్‌ను ఓడించామని సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు సత్యం, సుధాకర్ రెడ్డిలు పేర్కొన్నారు. కమ్యూనిస్టుల గురించి నీతిమాలిన మాటలు మాట్లాడితే ఖబడ్దార్ అని వారు హెచ్చరించారు.

# మునుగోడు గెలుపు బీఆర్‌ఎస్‌కు ప్రజల ఆశీర్వాదం

**హైదరాబాద్:** మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ పార్టీ విజయంపై రెడ్కో చైర్మన్, టీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఉప ఎన్నిక ఫలితం బీజేపీపై బీఆర్ఎస్ సాధించిన తొలి విజయమని, భవిష్యత్తులో బీజేపీపై పోరాటానికి ఈ విజయం నాంది పలికిందని అభివర్ణించారాయన. ఈ ఎన్నిక రాజగోపాల్ రెడ్డి, టీఆర్ఎస్ మధ్య పోరాటంలా కాకుండా అమిత్ షా వర్సెస్ కేసీఆర్ అన్నట్లుగానే జరిగిందన్నారు. బీజేపీతో పాటు ఈడీ, ఐటీ, సీబీఐ కలిసి వచ్చినా.. తెలంగాణ మొత్తం కేసీఆర్ వెంటే ఉందని ప్రజలు తేల్చి చెప్పారన్నారు. సాక్షాత్తు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఇతర కేంద్ర మంత్రులు వచ్చి హడావుడి చేసినా బీజేపీ ఎన్ని దుష్ట ప్రయత్నాలు చేసినా ప్రజలు మాత్రం టిఆర్ఎస్ వైపే ఉన్నామని స్పష్టమైన తీర్పునిచ్చారని సతీష్ రెడ్డి అన్నారు.

**బీజేపీకి చెంప పెట్టులాంటి సమాధానం**

బీజేపీ ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా ప్రజలు మాత్రం తమ మంచికోరే నాయకుడు కేసీఆర్‌కే జై కొట్టారన్నారు సతీష్ రెడ్డి. టీఆర్ఎస్‌కే పట్టం కట్టారని, రాష్ట్రంలో కల్లోలం సృష్టించాలనుకున్న బీజేపీకి మునుగోడు ప్రజలు చెంపపెట్టులాంటి సమాధానం ఇచ్చారని సతీష్ రెడ్డి అన్నారు. బీజేపీ నేతలు ఇకనైనా బుద్ధి తెచ్చుకొవాలన్నారు. టీఆర్ఎస్ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న.. రాజగోపాల్ రెడ్డి ఎప్పుడు సన్యాసం తీసుకోబోతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విజయం జాతీయ పార్టీ బీఆర్ఎస్‌కు మునుగోడు ప్రజలు ఇచ్చిన బహుమానమన్నారు. దేశంలోనూ తెలంగాణలో ఉన్న సంక్షేమ పథకాల్ని అమలు చేయాలని ప్రజలు ఆశీర్వదించి పంపిస్తున్నారని పేర్కొన్న సతీష్ రెడ్డి టీఆర్ఎస్‌కు విజయాన్ని అందించిన మునుగోడు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# దేశ రాజకీయాల్లో మార్పునకు ఇది నాంది

-మొదటి పేజి తరువాయి

పేర్కొన్నారు. బీజేపీ అహంభావాన్ని మునుగోడు ఓటర్లు అణచివేశారని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, బీజేపీ కుట్రలకు మధ్య కొనసాగుతున్న పోరాటంలో మునుగోడు ఓటర్లు టీఆర్ఎస్ కు మద్దతుగా నిలిచారని, వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్టు వెల్లడించారు. మున్ముందు ప్రజలంతా ఇదే స్ఫూర్తిని అందుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు హరీశ్ రావు వివరించారు.

# కేసీఆర్ పై ఉన్న నమ్మకానికి మునుగోడు గెలుపే నిదర్శనం

-మొదటి పేజి తరువాయి

పార్టీకి రాష్ట్ర ప్రజలు మద్దతు పలుకుతున్నారని ఈ ఎన్నిక ఫలితాలతో అర్థమైందని చెప్పారు. ఈడీ, సీబీఐ వంటి వాటితో బీజేపీ తమపై దాడులు చేయాలని ప్రయత్నించిందని, కానీ తమకు ప్రజల మద్దతు ఉందని మరోసారి రుజువైందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన ప్రతి ఒక్క హామీని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో నెరవేరుస్తామని చెప్పారు. మునుగోడు ఓటర్లు డబ్బు, మద్యానికి అమ్ముడు పోకుండా ధర్మాన్ని గెలిపించారని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మునుగోడును అన్ని విధాల అభివృద్ధి చేస్తారని ఆశించారు. మునుగోడు ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని మంత్రి జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు.

# టీఆర్ఎస్ కు ప్రత్యమ్నాయం బీజేపీయే

-మొదటి పేజి తరువాయి

ఒక్క ఓటమితో కుంగిపోయే పార్టీ బీజేపీ కాదని స్పష్టం చేశారు. ఓటమిని పాఠంగా స్వీకరించి రానున్న రోజుల్లో పార్టీ పటిష్టత కోసం మరింత కృషి చేస్తామని అన్నారు. మునుగోడులో కాంగ్రెస్ కు డిపాజిట్ కూడా రాలేదని, కాంగ్రెస్ పతనానికి ఇది అద్దం పడుతోందని చెప్పారు. దేశంలో ఇవాళ వెలువడిన ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ తన రెండు స్థానాలను కోల్పోయిందని తెలిపారు. కానీ బీజేపీ తన మూడు సీట్లతో పాటు మరో సీటులో గెలుపొందిందని పేర్కొన్నారు. మునుగోడులో టీఆర్ఎస్ అనైతికంగా విజయం సాధించిందని మండిపడ్డారు. ఊరికొక ఎమ్మెల్యేను దింపి కేసీఆర్ డబ్బు, మద్యంతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారని ఆరోపించారు.కమ్యూనిస్టులు, కాంగ్రెస్ సహకారంతో టీఆర్ఎస్ గెలిచిందని, నైతికంగా బీజేపీదే విజయం అని స్పష్టం చేశారు. గత ఎన్నికలో మునుగోడులో 12 వేల ఓట్లు సాధించిన బీజేపీ... తాజాగా 86 వేలకు పైగా ఓట్లు సాధించిందని చెప్పారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ కు ప్రత్యమ్యాయం బీజేపీయేనని తేల్చి చెప్పారు. రాహుల్ గాంధీ ఎన్ని సర్కస్ ఫీట్లు చేసినా దేశంలో కాంగ్రెస్ పుంజుకోవడం అసంభవమని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు.

# బీజేపీ ఢిల్లీ బాసులకు చెంపపెట్టులాంటి తీర్పు

-మొదటి పేజి తరువాయి

చరిత్ర లిఖించారని, వారికి శిరసు వంచి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు. "రాజకీయాల్లో హత్యలు ఉండవు, ఆత్మహత్యలు మాత్రమే ఉంటాయని పెద్దలు చెబుతారు. మునుగోడు ఎన్నికల్లో జరిగింది అదే. అహంకారంతో, డబ్బు మదంతో ఢిల్లీ బాసులు నరేంద్ర మోదీ, అమిత్ షా బలవంతపు ఉప ఎన్నికను మునుగోడు ప్రజలపై రుద్దే ప్రయత్నం చేశారు. కానీ మునుగోడు ప్రజలు వాళ్లిద్దరి అహంకారానికి చెంపపెట్టు లాంటి తీర్పునిచ్చారు. ఈ ఉప ఎన్నికను రుద్దినవారికి మునుగోడు ప్రజలు గుద్దిన గుద్దుడుతో దిమ్మదిరిగిపోయింది. ఈ ఉప ఎన్నికలో కనిపించిన బీజేపీ ముఖం రాజగోపాల్ రెడ్డి మాత్రమే అయినా, ఆయన వెనకుండిఆడించింది మోదీ, అమిత్ షా. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాల పట్ల ఏమాత్రం గౌరవం లేకుండా 9 రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూలదోసి, తెలంగాణలోనూ కూల్చేందుకు ప్రయత్నించారు. దీని వెనకున్నది మోదీ, అమిత్ షానే అని గుర్తించిన తెలంగాణ ప్రజలు ఓటుతో తమ చైతన్యాన్ని చాటారు. మునుగోడులో బీజేపీ అభ్యర్థిని అడ్డదారిలోనైనా గెలిపించాలని ఢిల్లీ నుంచి వందల కోట్లు కుమ్మరించారు. మునుగోడు ఎన్నికను ధనమయం చేశారు" అంటూ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. బండి సంజయ్ అనుచరుడు, కరీంనగర్ కార్పొరేటర్ భర్త చొప్పరి వేణు కోటి రూపాయాలతో దొరికిపోయాడని, ఈటల రాజేందర్ పీఏ కడారి శ్రీనివాస్ రూ.90 లక్షలతో పట్టుబడ్డాడని కేటీఆర్ వెల్లడించారు. డాక్టర్ వివేక్ గుజరాత్ నుంచి రూ.2.5 కోట్లు హవాలా ద్వారా తెప్పించి దొరికిపోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. వివేక్ ఈ ఎన్నికల కోసం రాజగోపాల్ రెడ్డికి రూ.75 కోట్లు బదిలీ చేశారని ఆరోపించారు. జమున హేచరీస్ కు రూ.25 కోట్లు బదిలీ చేశారని వెల్లడించారు. ఎక్కడ ఎన్నికలు జరిగినా ఈ వివేక్ ఓ హవాలా ఆపరేటర్ మాదిరిగా వ్యవహరిస్తున్నాడని కేటీఆర్ పేర్కొన్నారు. అంతేకాకుండా, రాజగోపాల్ రెడ్డి కుటుంబానికి చెందిన సుషీ ఇన్ ఫ్రా సంస్థ నుంచి రూ.5 కోట్లు మునుగోడు ఓటర్లకు, మునుగోడు బీజేపీ నేతల ఖాతాల్లోకి బదిలీ చేశారని వివరించారు. వీటన్నింటిపై తాము ఆధారాలతో సహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తే, ఢిల్లీలో ఒత్తిడి తెచ్చి ఎన్నికల సంఘం ప్రేక్షక పాత్ర వహించేలా చేశారని కేటీఆర్ ఆరోపించారు. అయినప్పటికీ మునుగోడు ప్రజలు టీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధికే ఓటు వేశారని ఉద్ఘాటించారు.

**ఇచ్చిన మాటకు కట్టుబడి మునుగోడు నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటాను...**

మునుగోడు ఉప ఎన్నికలో తమ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం సాధించడం పట్ల టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ట్విట్టర్ లో స్పందిస్తూ, మునుగోడు ఎమ్మెల్యేగా గెలిచిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి అభినందనలు తెలుపుకుంటున్నట్టు వెల్లడించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంపై నమ్మకం ఉంచి టీఆర్ఎస్ పార్టీకి ఓటేసినందుకు మునుగోడు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని వివరించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మునుగోడు నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని కేటీఆర్ స్పష్టం చేశారు. పెండింగ్ పనులు పూర్తిచేయడంపై దృష్టిసారిస్తామని తెలిపారు. అంతకుముందు, మీడియా సమావేశంలో మాట్లాడిన కేటీఆర్... మునుగోడులో గతంలో కంటే ఈసారి ఓటింగ్ శాతం పెరిగందని వెల్లడించారు. క్రితంసారి టీఆర్ఎస్ కు 34.29 శాతం ఓట్లు లభించాయని, ఈసారి ఓట్ల శాతం 43కి పెరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. కాగా, మునుగోడు ఉప ఎన్నికలో కారు గుర్తును పోలిన గుర్తుకు 6 వేల ఓట్లు పడ్డాయని, లేకపోతే టీఆర్ఎస్ మెజారిటీ మరింత పెరిగేదని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. బండి సంజయ్ నాటకాలను ప్రజలు పట్టించుకోలేదని అన్నారు. అనేక తప్పుడు ప్రచారాలు చేసినా, టీఆర్ఎస్ మెజారిటీని తగ్గించగలిగారేమో కానీ, విజయాన్ని మాత్రం అడ్డుకోలేకపోయారని కేటీఆర్ పేర్కొన్నారు.

# బై పోల్స్ ఫలితాలు.. ఏడింటిలో నాలుగు బీజేపీకే

**డెస్క్:** మునుగోడుతో పాటుగా 6 రాష్ట్రాల్లోని 7 అసెంబ్లీ నియోజ కవర్గాలకు జరిగిన ఉపఎన్నికలు ఫలితాలు ఈ రోజు వెలువ డ్డాయి. ఈ ఉపఎన్నికలో నాలుగు రాష్ట్రాల(బీహర్, ఉత్తరప్రదేశ్, హర్యానా, ఒడిశా)లో బీజేపీ విజయఢంకా మోగించింది. మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే శివసేన వర్గం విజయం సాధించగా, తెలంగాణలో టీఆర్ఎస్ విజయకేతనం ఎగరవేసింది. తెలంగాణలోని మునుగోడు అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై 10,040 ఓట్ల తేడాతో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపొందారు.

బీహార్ లోని మొకామా అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో రాష్ట్రీయ జనతాదళ్ అభ్యర్థి నీలం దేవి గెలుపొం దారు. బీజేపీ అభ్యర్థి సోనమ్ దేవీపై ఆమె పై 66 వేల 587 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. బీహార్ లోని గోపాల్‌గంజ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో బీజేపీ సత్తా చాటింది. ఆ పార్టీ సమీప అభ్యర్థి కుసుమ్ దేవి 2183 ఓట్ల తేడాతో ఆర్జేడీ అభ్యర్థి మోహన్ ప్రసాద్ గుప్తా పై విజయం సాధించారు. 2005 నుంచి ఇక్కడ బీజేపీ ఓడిపోయింది లేదు. ఉత్తరప్రదేశ్ లోని గోల గోకరనాథ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అమన్ గిరి విజయం సాధిం చారు. సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి వినయ్ తివారీ పై ఆయన 34,298 ఓట్లతో తెడాతో గెలిచారు. మహారాష్ట్ర లోని అంధేరి ఈస్ట్ లో జరిగిన ఉపఎన్నికలో ఉద్ధవ్ ఠాక్రే శివసేన అభ్యర్థి అయిన రుతుజా లట్కే ఘనవిజయం సాధించారు. రుతుజాకు మొత్తం 66,247 ఓట్లు పోలయ్యాయి. ఆ తర్వాత 12,776 ఓట్లతో నోటా రెండో స్థానంలో నిలిచింది. హర్యానా లోని ఆదంపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి భవ్య బిష్ణోయ్ 16 వేల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఈయన హర్యానా మాజీ సీఎం భజన్ లాల్ మనుమడు. భవ్య బిష్ణోయ్ వయసు ప్రస్తుతం 29 సంవత్సరాలు.ఒడిశా లోని ధామ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికలలో బీజేపీ అభ్యర్థి సూర్యవంశీ సూరజ్ .. బీజేడీ అభ్యర్తి అబంతి దాస్ పై 9,881 ఓట్ల తేడాతో గెలుపొందారు.

# మునుగోడు ఎన్నికలో విమర్శలపాలైన వికాస్ రాజ్

**హైదరాబాద్** : మునుగోడు ఉప ఎన్నికకు నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి రిజల్ట్ వచ్చే దాకా అందరికి బాగా వినిపించిన పేరు వికాస్ రాజ్. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అయిన వికాస్ రాజ్ వ్యవహార శైలిపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పించాయి. మునుగోడు బైపోల్ లో టీఆర్ఎస్ పార్టీకి కొమ్ము కాసేలా ఆయన వ్యవహరిస్తున్నారని ప్రతిపక్షాల నాయకులు ధ్వజమెత్తారు. బైపోల్ కు సంబంధించి ఆయన తీసుకున్న పలు నిర్ణయాలు వివాదాస్పదంగా మారాయి.

రోడ్డు రోలర్ గుర్తు తొలగింపుపై ఈసీ సీరియస్

మునుగోడు బైపోల్ లో యుగతులసి పార్టీ తరఫున శివకుమార్ పోటీ చేశారు. మొదట్లో ఆయనకు ఈసీ రోడ్డు రోలర్ గుర్తును కేటాయించింది. అయితే రోడ్డు రోలర్ గుర్తు కేటాయింపుపై టీఆర్ఎస్ పార్టీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. రోడ్డు రోలర్ తమ పార్టీ గుర్తు కారును పోలి ఉందని, ఆ గుర్తుతో తమకు నష్టం కలుగుతుందని ఈసీకి ఫిర్యాదు చేశారు. వెంటనే రోడ్డు రోలర్ గుర్తును తొలగించాలని సీఈవో వికాస్ రాజ్ ను కోరారు. ఈ క్రమంలోనే వికాస్ రాజ్ రోడ్డు రోలర్ గుర్తును తొలగించి బేబీ వాకర్ గుర్తున కేటాయించారు. తన గుర్తు మార్పుపై శివకుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం సీఈవో వికాస్ రాజ్ తీరుపై మండిపడింది. శివకుమార్ కు వెంటేనే రోడ్డు రోలర్ గుర్తును కేటాయించాలని ఆదేశించింది. ఈ వ్యవహారంలో అప్పటి ఆర్వో జగన్నాథరావును బాధ్యుడిని చేస్తూ ఆర్వో విధుల నుంచి తప్పించారు. ఆయన స్థానంలో మిర్యాలగూడ ఆర్డీవో రోహిత్ సింగ్ ను నియమించారు.

**ఎన్నికల కోడ్ ను అమలు చేయడంలేదంటూ సీఈవోపై విమర్శలు**

డూప్లికేట్ ఓటర్లు, గుర్తుల కేటాయింపు, ఎన్నికల కోడ్ అమలు, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాల్లో సీఈవో వికాస్ రాజ్? వ్యవహార శైలి బాగాలేదని ప్రతి పక్షాలు విమర్శలు గుప్పించాయి. ఈ నేపథ్యంలోనే స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం వికాస్ రాజ్ ను తన పద్ధతి మార్చుకోవాలని సూచించినట్లు తెలిసింది. రాష్ట్ర పరిధిలో సీఈవో దగ్గర పరిష్కారానికి నోచుకోవాల్సిన ఫిర్యాదులు, అప్పటికప్పుడు తీసుకోవాల్సిన నిర్ణయాలు, ఎన్నికల రూల్స్ పాటించేలా చూడాలంటూ వస్తున్న వినతులు తమ వరకు రావడం ఏంటని ఈసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. మునుగోడులో యథేశ్చగా మద్యం, డబ్బు పంపిణీ చేస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆరోపణలు వస్తుంటే చర్యలు తీసుకోకుండా ఏం చేస్తున్నారని సీఈవోని ప్రశ్నించింది. అందరి ఫిర్యాదులు, వినతులు పరిగణనలోకి తీసుకోవాలని ఈసీ సూచించింది. వెబ్ సైట్ లో ఫలితాలను అప్డేట్ చేయడంలో నిర్లక్ష్య వైఖరిమునుగోడు బైపోల్ కౌంటింగ్ ఈ రోజు ఉదయం ప్రారంభమైంది. మొత్తం 15 రౌండ్లలో ఫలితాలను వెల్లడించారు. ఈసీ నిబంధనల ప్రకారం రౌండ్ పూర్తి కాగానే ఫలితాలను ఈసీ అధికారికి వెబ్ సైట్ లో పొం దుపరచాలి. కానీ మొదటి నాలుగు రౌండ్లు పూర్తయిన కూడా ఫలితాల వివరాలను వెబ్ సైట్ లో పొందు పరచలేదు. దీంతో సీఈవోపై వికాస్ రాజ్ బీజేపీ నుంచి తీవ్ర విమర్శలు వచ్చాయి. టీఆర్ఎస్ ను గెలిపించడానికే వికాస్ రాజ్ ఫలితా లను సైట్ లో పెట్టలేదని బండి సంజయ్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీఈవోకు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఫోన్ చేసిన 10 నిమిషాల్లోనే ఫలితాల వివరాలను సైట్ లో పెట్టారు.

# కేసీఆర్ 15 రోజుల్లో హామీలు నెరవేర్చాలి

**హైదరాబాద్** : మునుగోడులో తమ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఓటమిపాలైన అనంతరం తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. మునుగోడులో ఒక్క రాజగోపాల్ రెడ్డిని ఎదుర్కోవడానికి టీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులంతా వచ్చారని అన్నారు. 16 మంది మంత్రులు, 86 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మునుగోడులో టీఆర్ఎస్ అభ్యర్థి కోసం పనిచేశారని, అయినప్పటికీ వారి అభ్యర్థికి వచ్చింది ఓ మోస్తరు మెజారిటీ మాత్రమేనని విమర్శించారు. ఒక్కో టీఆర్ఎస్ ఎమ్మెల్యే ఒక్కో పోలింగ్ బూత్ కు పనిచేశారని తెలిపారు. ఇంతకీ మునుగోడులో గెలుపు ఎవరిది? అని బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ దా? కేటీఆర్ దా? హరీశ్ రావుదా? వామపక్షాలదా? కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిదా? అని అన్నారు. ఈ ఉప ఎన్నిక కోసం టీఆర్ఎస్ పార్టీ రూ.1000 కోట్లు పంచిందని ఆరోపించారు. మునుగోడు విజయం తర్వాత టీఆర్ఎస్ నేతలు విర్రవీగుతున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మునుగోడులో టీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే 15 రోజుల్లో హామీలు నెరవేరుస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. కాగా, ఇతర రాజకీయ పక్షాలకు చెందిన 12 మందిని టీఆర్ఎస్ లో చేర్చుకున్నారని, వారితో రాజీనామాలు చేయించి ప్రజాక్షేత్రంలో తీర్పు కోరే దమ్ము టీఆర్ఎస్ పార్టీకి ఉందా అని బండి సంజయ్ సవాల్ విసిరారు. ఏదేమైనా మునుగోడులో ప్రజాతీర్పును శిరసావహిస్తున్నామని తెలిపారు. అనేక రకాలుగా బెదిరించినా, వెనుకంజ వేయకుండా పోరాడిన బీజేపీ కార్యకర్తలకు శిరసు వంచి నమస్కరిస్తున్నట్టు పేర్కొన్నారు. మునుగోడు ఓటమిపై కార్యకర్తలు నిరుత్సాహపడొద్దని సూచించారు.

# మునుగోడులో టీఆర్ఎస్ విజయభేరి

-మొదటి పేజి తరువాయి

గతంకంటే 4 శాతం ఎక్కువ ఓట్లు సాధించారు కూసుకుంట్ల. మరోవైపు గతంలో 49 శాతం ఓట్లు సాధించిన రాజగోపాల్ 38 శాతం ఓట్లు దక్కించుకున్నారు. మునుగోడు బై పోల్ లో కాంగ్రెస్ కు డిపాజిట్ గల్లంతైంది. ఆ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి 22 వేల 449 ఓట్లను మాత్రమే సాధించారు. కనీసం పోటీ ఇవ్వలేక హస్తం పార్టీ చతికిల పడింది. కనీసం థర్డ్ ప్లేస్ అయినా వస్తుందని అనుకున్నా..డిపాజిట్ కోల్పోవడం కార్యకర్తల్లో తీవ్ర నిరాశ నెలకొంది. సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకునేందుకు కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ప్రయత్నించినా ..పోటీ టీఆర్ఎస్, బీజేపీ మధ్యనే సాగింది. కమ్యునిస్టులు టీఆర్ఎస్ తో కలిసి రావడం బాగా కలిసి వచ్చింది. కాంగ్రెస్ ఓటు బ్యాంకును కాపాడుకోవడంలో ఆ పార్టీ అగ్రనేతలు విఫలమయ్యారనే విమర్శలు వస్తున్నాయి. మునుగోడు ఎన్నికలు జరుగుతున్న సమయంలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర కొనసాగుతున్నా..హస్తం పార్టీకి మైలేజ్ తీసుకురాలేకపోయాయి. మరోవైపు కాంగ్రెస్ లో కలహాలు, కుమ్ములాటలు తీవ్రంగా ప్రభావం చూపించాయి. ఆశించిన స్థాయిలో పోటీ ఇవ్వలేకపోవడంపై రెండు రౌండ్ల ఫలితాలు వెలువడగానే పాల్వాయి స్రవంతి కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోయారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మునుగోడు బై పోల్ ప్రచారంలో పాల్గొనకపోవడం, పాల్వాయి స్రవంతికి మద్దతు ప్రకటించకపోవడం కాంగ్రెస్ పాలిట ప్రతికూల అంశంగా మారింది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్వయంగా మునుగోడులో ప్రచారం చేసినా ఓటర్లను ఆకర్షించడంలో సక్సెస్ కాలేకపోయారు.

# మునుగోడును అభివృద్ధి చేస్తా

-మొదటి పేజి తరువాయి

తనను బలపర్చిన టీఆర్ఎస్ నాయకులు అందరికీ రుణపడి ఉంటానన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుతో టీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. తెలంగాణ భవన్ లో టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బాణా సంచా కాలుస్తూ వేడుకలు జరుపుకున్నారు. మునుగోడు ఉప ఎన్నిక ఈ నెల 3న జరిగింది. కౌంటింగ్ నవంబర్ 11వ తేదీ శనివారం జరిగింది. 15 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరిగింది. బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై 10,341 ఓట్ల తేడాతో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపొందారు. కాంగ్రెస్ కు డిపాజిట్ గల్లంతైంది. స్రవంతి కేవలం 22 వేల 449 ఓట్లను మాత్రమే సాధించారు.

# మునుగోడులో గెలిచింది కూడా ఓ గెలుపేనా?

-మొదటి పేజి తరువాయి

చేసి, ఓటర్లను బెదిరించి, ఫాంహౌస్ డ్రామా ఆడి... కేవలం 10 వేల ఓట్లతో గెలిచిన గెలుపు కూడా ఓ గెలుపేనా? అంటూ షర్మిల విమర్శించారు. అదే సమయంలో బీజేపీపైనా విమర్శనాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేని కొని తెచ్చి, ఉప ఎన్నిక తెచ్చిన బీజేపీకి నైతికత గురించి మాట్లాడే హక్కులేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి పార్టీని బలోపేతం చేసుకోవాలనుకుంటున్న బీజేపీకి ఇప్పుడైనా సిగ్గువచ్చిందా? దొంగదారి రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరని ఇప్పటికైనా అర్థమైందా? అని వ్యాఖ్యానించారు.

# ప్రమాదం ఉందని తెలిసినా.. రాహుల్ వెనకడుగు వేయలేదు..

-మొదటి పేజి తరువాయి

యాత్ర ముగుస్తుందన్నారు. రాహుల్ భారత్ జోడో యాత్రకు మద్దతుగా వీడ్కోలు పలికేందుకు రేపు మేనూరులో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, ఈ సభకు అందరూ భారీగా తరలిరావాలని పిలుపిచ్చారు. ప్రపంచ చరిత్ర పుటల్లో దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ శాంతియుత పోరాటం చేశారని, వారి స్ఫూర్తితో రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టారని రేవంత్ కొనియాడారు. ఈడీ, సీబీఐ దాడులు చేసినా, రాహుల్ ప్రాణాలకు ప్రమాదం ఉందని తెలిసినా.. ఆయన వెనకడుగు వేయలేదని ప్రశంసించారు. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ అవినీతితో కుళ్లి, కృశించి పోయిందని విమర్శించారు. దేశం చాలా ప్రమాదకరమైన పరిస్థితిలో ఉందని, అందుకే ప్రజలంతా భారత్ జోడో యాత్రకు మద్దతుగా కదలిరావాలని పిలుపిచ్చారు. రేపటి సభను విజయవంతం చేయాలని కోరారు. రాహుల్ యాత్రకు అన్ని వర్గాల నుంచి మంచి స్పందన వచ్చిందని, యాత్రను విజయవంతం చేసిన ప్రజలకు రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

శుభ తెలంగాణ RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
సోమవారం | మేడ్చల్
7 నవంబర్ 2022
www.subhatelangana.in


# బాడీ బిల్డింగ్ జిల్లా అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

- తెలంగాణ రాష్ట్ర బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హరిసింగ్



హయత్నగర్ తెలంగాణ రాష్ట్ర బాడీ బిల్డింగ్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఫిట్నెస్ 9 జిమ్లో జరిగిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఎన్నిక చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హరిసింగ్ రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఆమోదించినట్లు వెల్లడించారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా కె.సంజీవ,ఉపాధ్యక్షులుగా దేవేందర్ యాదవ్,జి. విజయ్ నేత,జనరల్ సెక్రటరీగా కె.సంపత్ రెడ్డి, ట్రెజరర్ యం.సుధీర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బి.రవిప్రకాష్,జె.యశ్వంత్ కుమార్, జాయింట్ సెక్రటరీలుగా కె.సంజయ్ (సంగమేశ్వర్),ఆడల యాదగిరి,బోడ శ్రావణ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అజీమ్,శివప్రసాద్,మేడి రజినీకాంత్,ఇ.దేవేందర్, సాయికృష్ణ యాదవ్లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో పలు జిమ్ సెంటర్ల యజమానులు, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న నకిలీ నక్సలైట్ల అరెస్ట్



మహబూబాబాద్ జిల్లాబయ్యారం మండలంలో మావోయిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి జగన్ పేరుతో నకిలీ నక్సలైట్లు బయ్యారం, ఇల్లందు, గుండాల, కొమరారం, మహబూబాబాద్ మండలాలలో వ్యాపారులను బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడిన షేక్ యుసుబ్, ధారావత్ శేఖర్, బానోత్ రవీందర్ లను అరెస్ట్ చేసినట్లు గార్ల-బయ్యారం సిఐ బాలాజీ బయ్యారం ఎస్ ఐ రమాదేవి ఆదివారం బయ్యారం పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో తెలిపారు.. వారి వద్ద నుండి మూడు తులాల బంగారం చైన్, ఒక బైక్, రెండు కార్లు, రెండు లక్షల నగదు రికవరీ చేసి ఈ ముగ్గురిని రిమాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు.

**బెదిరింపు కాల్స్ వస్తే ధైర్యంగా పోలీస్ వారికి తెలియజేయండి**

నక్సలైట్ల పేరుతో అక్రమవసులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.. మహబూబాబాద్ జిల్లాలో వివిధ మండలాల్లో నకిలీ నక్సలైట్లు వ్యాపారులను బెదిరిస్తున్నారని ఎవరు ధైర్యంగా సమాచారం ఇవ్వటం లేదని అన్నారు. అదేవిధంగా వ్యాపారస్తులకి, కాంట్రాక్టర్లకి ఎవరికైనా నక్సలైట్ల పేరుతో బెదిరింపు కాల్స్ వస్తే ధైర్యంగా పోలీసు వారికి తెలియజేయగలరని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఎం. రమాదేవి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# బాధిత కుటుంబానికి డాక్టర్ మురళి నాయక్ సహాయం.

- అందజేసిన గూడూరు కాంగ్రెస్ శ్రేణులు



గూడూరు మండలం మచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండల నాయకులు కొట్టేం.రామచంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని ఫోన్లో పరామర్శించి,కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అదే విధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మురళి నాయక్ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అర్రెమ్. వీరస్వామి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు,మండల కాంగ్రెస్ నాయకులు పూజరి. శంకర్, గోపాగాని మహేందర్, మచర్ల గ్రామ అధ్యక్షులు కొట్టేం.వెంకన్న,బ్రాహ్మణ పల్లి గ్రామ అధ్యక్షులు మెరుగు మధు,పొనుగోడు గ్రామ అధ్యక్షులు ముత్యం లక్ష్మీనారాయణ, గూడూరు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు హెచ్చు శివ,కొట్టేం శ్రీను, దారం.శ్రీనివాస్, కొట్టేం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవ సంబరాలు

**- మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న చిరంజీవి**



పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 2 వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న చిరంజీవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మునుగోడు విజయోత్సవ సంబరాలు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ అధ్యక్షుడు కంచర్ల సత్యనారాయణ రెడ్డి,టిఆర్ఎస్ ఇబ్రహీంపట్నం వైస్ ప్రెసిడెంట్ బంగారు శశి,గూడెపు శ్రీనివాస్ గౌడ్, మద్ది రాజీవ్ రెడ్డి,చెవుల శ్రీను,శ్రీధర్ రెడ్డి,శ్రీకాంత్, నవీన్, కాటం శ్రీశైలం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నివర్గాల ప్రజలు టీఆర్ఎస్ కు బ్రహ్మారథం

## అంబేద్కర్ చౌరస్తాలో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ





**ఎల్బీనగర్ :** హయత్ నగర్, మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధిని చూసి అన్నివర్గాల ప్రజలు టీఆర్ఎస్ కు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. మునుగోడు ఎన్నికల్లో బీజేపీకి తగిన విధంగా బుద్ధి చెప్పిన నియోజకవర్గం ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ కమిటీ జనరల్ సెక్రటరీ యానాల కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్, మాజీ అధ్యక్షుడు గుడాల మల్లేష్ ముదిరాజ్, మహిళా విభాగం అధ్యక్షురాలు అంజలి గౌడ్, కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ ముత్యాల చంద్రశేఖర్ రావు, ఉద్యమ నాయకులు కాటిపాక స్కైలాబ్, కోట సత్తిరెడ్డి, రవీందర్ రెడ్డి, గంగని నాగేష్, వేముల అమరావతి, సుందు వరలక్ష్మి, మధు ముదిరాజ్, టీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం బాలకృష్ణయాదవ్, అబ్దుల్ ఖాదీర్, మహేష్ గౌడ్, సుమన్ గౌడ్,అనిల్ రెడ్డి, తొండ వెంకటేష్, అయ్యన్న, శ్రీరాములు, మకట్ లాల్, శోభన్, రాజురామ్, సాయి, కైలాస్, రజిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో పద్మశాలి కుల బాంధవుల సమీకరణ

**మండల కమిటీ ఆధ్వర్యంలో పోపా కమిటీ, యూత్ కమిటీ ఆశావాహుల వివరాలు సేకరణ**



**బయ్యారం** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో బయ్యారం గ్రామ పద్మశాలి కుల బాంధవులు ఆదివారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు,పద్మశాలి కుల ఉద్యోగ,వ్యాపారస్తులు,
పద్మశాలి యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా బయ్యారం గ్రామ అధ్యక్షులు, జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి చందా రామకృష్ణ మాట్లాడుతూ...గత కమిటీ సంఘం కోసం చేసిన అభివృద్ధి పనులను, సమన్వయ పరిచిన తీరును కొనియాడారు. అదే స్ఫూర్తితో రెట్టింపు ఉత్సాహంతో ప్రస్తుత కమిటీ పనిచేస్తుందని గుర్తు చేశారు. ఇప్పటికే పద్మశాలి కమ్యూనిటీ హాల్ కు దాతలు చేసిన సాయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దాతల సహృదయాన్ని బయ్యారం పద్మశాలి కుల బాంధవుల మనసులో ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. పద్మశాలి సంఘం బయ్యారం మండల అధ్యక్షులు కొదుమూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందరి సమిష్టి సాకారంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరుగుతుందని మళ్ళీ అందరూ పెద్ద మనసు చేసుకొని ఎంతో కొంత తొడ్పాటు ఇవ్వాలని కోరారు. కార్యదర్శి చలమళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ...కుల బాంధావుల సమిష్టి కృషితో ఉద్యోగ, వ్యాపారస్తులు,యువత కుల సంఘం అభివృద్ధి లో పాలుపంచుకోవాలని, అందుకు త్వరలో మండల స్థాయి పోపా కమిటీ,యూత్ కమిటీలో బయ్యారం గ్రామం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మండల కార్యదర్శి గంగిశెట్టి రాందాసు,మండల కోశాధికారి మోరం ప్రభాకర్,యలగం కృష్ణమూర్తి, మోత్కూరి ధనుంజయులు,రచ్చ వెంకటేశ్వర్లు,రావిరాల పురుషోత్తం, కైరంకొండ గణేష్, వన్నాల శివ, వెంకటేశ్వర్లు తదితరులు కుల సంఘం అభివృద్ధికై, భవిష్యత్ ప్రణాళికలు,తమ విలువైన సూచనలు ఇచ్చారు. రాజు,గుమ్మడెల్లి రామకృష్ణ కుల సంఘం కోసే చేసే సేవలను కొనియాడారు. పద్మశాలి కుల యువత వీరి భావాలలో ముందుండి పద్మశాలి కులాన్ని పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. తదుపరి పోపా కమిటీ, యూత్ కమిటీ ఎన్నికలో ఆశావాహుల పేర్లను సేకరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ఉద్యోగ వ్యాపారస్తులు,యూత్ పాల్గొన్నారు.

# గిర్ధవర్ భజన్ మందిర్ స్థలం కబ్జా



**మేడ్చల్** అల్వాల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని యాప్రాల్ ప్రభుత్వ పాఠశాల ఎదురుగా ఉన్న సర్వేనెంబర్ 255 లో గల గ్రామకంఠం పరిధి ప్రభుత్వ స్థలాన్ని స్థానిక నాయకులు కబ్జాకు పాల్పడుతున్నారంటూ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే 1978 లో అప్పటి గిర్ధవర్ భజన మందిర్ కోసం ఒక గుంట స్థలాన్ని కేటాయించడం జరిగిందని,అప్పటినుండి ఎన్నో ప్రభుత్వాలు మారాయి, ఎంతోమంది ఎమ్మెల్యేలు వచ్చారు, పోయారు. భజన మందిర్ నిర్మాణం జరగలేదని ఖాళీగా ఉందంటూ స్థానికంగా
ఉన్న నాయకులు ఆ భూమిపై కన్నేశారు కావున మాకు న్యాయం చేయాలంటూ ఆదివారం నాడు విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వారి సమస్యను తెలియపరిచారు. అంతేకాకుండా ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక చొరవ తీసుకొని భజన మందిర్ నిర్మాణం కోసం సహకరించాలంటూ స్థానిక ప్రజలు కోరారు. స్థానిక నాయకుడు మాపై ఎన్నోసార్లు దుర్భాషలాడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాకు సహకరించి మందిరం స్థలాన్ని మాకు ఇప్పించగలరని విన్నవించుకున్నారు.

# నల్లగొండ గడ్డ టిఆర్ఎస్ అడ్డా




- కోమటిరెడ్డి బ్రదర్స్ ఇప్పుడైనా బుద్ధి తెచ్చుకోవాలి
- జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్

మునుగోడు లో టిఆర్ఎస్ పార్టీ గెలుపును హర్షిస్తూ మద్దిరాల మండలం కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర బాణసంచా కాల్చి కార్యకర్తలతో బారి ఎత్తున్న ర్యాలీ నిర్వహించి బైక్ ర్యాలీతో మండల కేంద్రం లో తిరుగుతూ బాణసంచలు కాలుస్తూ సంబురాలు నిర్వహించిన సూర్యాపేట జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు...మునుగోడు ఉపఎన్నికల్లో తెరాస పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఘన విజయంతో, బీజేపీ పతనం మొదలైంది, కేసీఆర్ నాయకత్వంలో దేశం అగ్రగామిగా నిలువబోతుంది సూర్యాపేట జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ రజాక్ అన్నారు. అహంకారానికి ఆత్మగౌరవానికి జరిగిన పోరాటంలో ఘన విజయాన్ని మునుగోడు ప్రజలు సాధించారని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు అభివృద్ధి కె అండగా ఉంటారని మరోసారి నిరూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ రవీందర్ రావు మరియు ప్రజాప్రతినిధులు, తెరాస ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఉప ఎన్నికల లో తెరాస అభ్యర్థి గెలుపు సంబరాలు

గౌరారంలో మునుగోడు గెలుపు విజయోత్సవ సంబరాలు కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామంలో తెరాస విజయోత్సవ సంబరాలు గ్రామ సర్పంచ్ అనసూయ శంకర్ ఆధ్వర్యంలో తెరాస పార్టీ నేతలు కార్యకర్తలు మునుగోడు ఉప ఎన్నికల లో తెరాస అభ్యర్థి గెలుపు సంబరాలు ఘనంగా టపాకాయలు కాలుస్తూ సంబరాలు జరిపారు అనంతరం వారు మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలలో తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి 10059 ఓట్ల మెజారిటీతో గెలుపొందారని వారు అన్నారు అనంతరం ఈ కార్యక్రమంలో గ్రామ తెరాస పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పటేల్ గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఎస్ రాములు వార్డ్ మెంబర్లు సాయిలు పోచయ్య మహేందర్ ఎల్లయ్య పార్టీ కార్యకర్తలు సాయ గౌడ్ మైసయ్య గౌరయ్య మారుతి తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి

- రాజీనామా చేస్తేనే నియోజకవర్గ అభివృద్ధి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ సంయుక్త కార్యదర్శి ఎన్ను గోవర్ధన్ రెడ్డి



(ఇబ్రహీ ంపట్నం ) ఇబ్రహీంపట్నం అభివృద్ధి చెందాలి అంటే వెంటనే మునుగోడు ఎమ్మెల్యే మాదిరిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి రాజీనామా చేయాలి జిల్లా మాజీ సంయుక్త కార్యదర్శి ఎన్ను గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం వెనుకబడి ఉండటానికి మంచిరెడ్డి కిషన్ రెడ్డి కారణం.
15 సంవత్సరాలు ఎమ్మెల్యే గ ఉండి ఆ ఊరు ఈ ఊరు దత్తత తీసుకోవడం తప్ప ఎక్కడ ఎలాంటి అభివృద్ధి చేయలేదు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది తప్పితే ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కడ చేయలేదు. తన తన పదవి కార్యకర్తలను కాపాడుకోవడమే సరిపోయింది ఇంకా పాలన ఏం చేస్తారు. ఇంక మా అంటే 8 నెలలు నుంచి పది నెలల వరకు మాత్రమే ఎమ్మెల్యేగా ఉంటారు కానీ ఇప్పుడు రాజీనామా చేస్తే ఇబ్రహీంపట్నం అభివృద్ధి చెంది ఇబ్రహీంపట్నం ప్రజలు సరైన నాయకున్ని ఎన్నుకుంటారాని కాంగ్రెస్ పార్టీతరపున డిమాండ్ చేశారు.

# ఉచిత పోలీసు శిక్షణా శిబిరాన్ని అభ్యర్థులు వినియోగించుకోవాలి

## సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపి శంకర్ యాదవ్





**ఎల్బీనగర్** అబ్దుల్లాపూర్మెట్ జన్నుర్మ్ కాలనీ పరిధిలోని సొంత క్రీడ మైదానంలో నిరుద్యోగ యువత ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న పోలీస్ నియామకాల కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 17291 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. నిరుద్యోగ అభ్యర్థులు ఇప్పటికే ప్రాథమిక వడపోత పరీక్ష పూర్తిచేసుకుని,శారీరక సామర్థ్య పరీక్ష కొరకు ఎదురు చూస్తున్నారు. ఈసారి రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక పరీక్ష లో అత్యంత తక్కువ శాతం ఉత్తీర్ణత రావటం వలన ఫిజికల్ ఎక్జామినేషన్ లో పాస్ అయితే ఉద్యోగం సాధించినట్లే అని అభ్యర్థులు ప్రతి ఒక్కరూ ఈ విభాగం పై దృష్టి సారించడం జరిగింది. అయితే గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువత సాధన చేయటానికి సరైన మైదానాలు లేకపోవటం వలన, దీనిని దృష్టిలో పెట్టుకుని సురక్ష సేవా సంఘం సొంత క్రీడా మైదానంలో అభ్యర్థుల కొరకు ఉచిత శిక్షణ ప్రారంభించడం జరిగింది. మొదట్లో అబ్దుల్లపూర్ మెట్టు మండల పరిధిలో ఉన్న అభ్యర్థులు వచ్చినప్పటికీ ఇప్పుడు దూరప్రాంతాలు అయిన మిర్యాలగూడ, సూర్యాపేట, మహబూబ్నగర్, వరంగల్,సంగారెడ్డి, ఇబ్రహీంపట్నం,నుండి అభ్యర్థులు సమీప హాస్టల్లో ఉంటూ శిక్షణ తరగతులకు హాజరు కావడం జరుగుతుంది. పోలీస్ శాఖ వారు ఇంకా శాసన సభ్యులు ప్రారంభించిన శిక్షణా శిబిరాలకు ధీటుగా, స్వచ్ఛందంగా ఈ శిబిరం ఏర్పాటు చేసి అనేక మంది నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించడం ఎంతో సంతృప్తి నిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు సంఘ సంయుక్త కార్యదర్శి ఎండి.రాషద్ శిక్షణా శిబిరాన్ని సందర్శించి దూరప్రాంతాలనుండి వస్తున్న 108 మంది శిక్షణార్థులకు అల్పాహారం అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సలహాదారులు నాగవల్లి యాదగిరి, సభ్యులు కొలవెంటి ప్రసాద్ రావు, ఎండి.షమ్ము,ఎండి.ఖలీల్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

- సన్‌రైజ్ హాస్పిటల్, మాథర్ థెరిస్సా క్లినిక్ అండ్ ల్యాబ్ సయుక్తంగా





**ఎల్బీనగర్** వీరన్నగుట్టలో ఉచిత వైద్య శిబిరం ఎల్‌బీనగర్ నియోజకవర్గ పరిధిలోని హయత్‌నగర్ మండలం, మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్ట శిర్డీసాయినగర్ కాలనీ, బడుగు బలహీన వర్గాల కాలనీలో ఆదివారం సన్‌రైజ్ హాస్పిటల్ హయత్‌నగర్, మథర్ థెరిస్సా క్లినిక్ ఆండ్ ల్యాబ్ హయత్ నగర్ సయుక్తంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేషంగా స్పందన వచ్చినట్లు డాక్టర్ నర్సింహ యాదవ్ తెలిపారు. కంటి పరీక్షలు, బీపీ, షుగర్ టెస్టులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలపై వైద్యులు పరీక్షలు చేశారు. కాలనీ వాసుల అరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన ఆయా దవాఖానలకు కాలనీ అధ్యక్షుడు కేకేఎల్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సన్‌రైజ్ హాస్పిటల్ హయత్‌నగర్, మథర్ థెరిస్సా క్లినిక్ ఆండ్ ల్యాబ్ వైద్య సిబ్బంది, కాలనీ వాసులు కోటయ్య, నరేశ్, చిన్నా యాదవ్, బాలు, సత్తయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# వంశీ అనే విద్యార్థికి న్యాయం చేయాలి

- ఫీజులను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలం
- గురునానక్ యూనివర్సిటీ యాజమాన్యం పైన హత్య కేసు నమోదు చేయాలి
- వెంటనే గురునానక్ యూనివర్సిటీ పర్మిషన్ రద్దు చేయాలి
- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్



**ఇబ్రహీంపట్నం** గురునానక్ యూనివర్సిటీలో మూడో ఇయర్ చదువుతున్న వంశీ అనే విద్యార్థి గత నాలుగు రోజుల క్రితం ఫీజు కట్టడం లేదని యాజమాన్యం ఒత్తిడి చేయడం వల్ల పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగింది.విద్యార్థి మృతి పట్ల ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ సంతాపాన్ని తెలియజేస్తుంది.వంశీ ది ఆత్మహత్య కాదని యూనివర్సిటీ హత్య అని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్ అన్నారు. గత నాలుగు రోజుల క్రితం ఇబ్రహీంపట్నం లోని గురునానక్ యూనివర్సిటీలో ఫీజు కట్టలేదని ఒత్తిడి వల్లనే విద్యార్థి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.ప్రభుత్వం ఇష్టానుసారంగా ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులు ఇచ్చి ఫీజుల దోపిడీ చేయమని ఓ రకంగా ప్రోత్సహిస్తుందని అన్నారు.ఫీజులు కట్టలేక గత వారం రోజుల కాలంలోనే ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని అందులో వంశీ అనే విద్యార్థి చనిపోయాడని అన్నారు.కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు.అలాగే వంశీ కుటుంబానికి 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా యూనివర్సిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఫీజులు తగ్గించని యెడల రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామని అన్నారు.

## మరో సారి తన మంచి మనసును చాటుకున్న రాజునాయక్

**ఇబ్రహీంపట్నం** నందివనపర్తి గ్రామానికి చెందిన ఆరిగేడ్ల దేవుడు రాములమ్మ దంపతులు కడు పేదరికంలో జీవనం సాగిస్తున్నారు. కనీస వసతులైన మరుగుదొడ్డి సదుపాయం కూడా లేని పరిస్థితుల్లో మాజీ సర్పంచ్ అయినటువంటి రాజునాయక్ ని సంప్రదించారు. దీంతో తక్షణమే స్పందించిన రాజునాయక్ మరుగుదొడ్డి నిర్మాణ ఖర్చులకు 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం రాములమ్మ మాట్లాడుతూ అడిగిన వెంటనే కాదనకుండా సహాయం చేసిన రాజునాయక్ కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. మాజీ సర్పంచ్ రాజునాయక్ మాట్లాడుతూ పేద ప్రజలకు సహాయం చేయడంలోనే తనకు ఎంతో సంతృప్తి కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ మెంబర్ హైమదీ బేగం, ఎండీ షాహేద్ , శ్రీకృష్ణ యాదవ యూత్ అధ్యక్షులు సైతాన్ శేఖర్, కాలనీ వాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలు.... మానసిక ఉల్లాసాలు!!

- ఫ్రెండ్లీ క్రికెట్ ను ప్రారంభించిన ఇల్లందు మున్సిపల్ చైర్మన్
- ఆటో యూనియన్ ఓనర్ అండ్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో క్రీడ పోటీలు



**ఇల్లందు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు పట్టణంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం ఎన్నో రకాల సమస్యలపై పోరాడే ఆటో రిక్షా వారు ఫ్రెండ్లీ క్రికెట్ లాంటి క్రీడా పోటీలను ఆడడంపట్ల వారు మానసిక ఒత్తిడికి లోను కాకుండా ,తోటి డ్రైవర్లతో స్నేహభావా వాతావరణం కలుగ చేసుకోవడం జరుగుతుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ఓనర్స్అండ్ డ్రైవర్స్ పాల్గొనడం జరిగింది.

# కార్మిక వర్గం ఏకం కావాలి.

## ఐఎఫ్ టీ యుజిలా కార్యదర్శి. డి ప్రసాద్ .

**టేకులపల్లి:** భారత కార్మిక సంఘాల సమాఖ్యా (ఐ ఎఫ్ టి యు ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ టేకులపల్లి కార్మిక వర్గం ఏకం కావాలి. ఐఎఫ్ టీ యు జిల్లా కార్యదర్శి. డి ప్రసాద్ . భారత కార్మిక సంఘాల సమాఖ్యా (ఐ ఎఫ్ టి యు ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం ఈరోజు టేకులపల్లి లో జిల్లా అధ్యక్షులు అర్ . మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి డి ప్రసాద్ మాట్లాడుతూ కార్మిక వర్గంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఏకం కావాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ రంగ సంస్థలను నరేంద్ర మోడీ తన మిత్రులకు తాకట్టు పెడుతున్నారని ..దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టుతున్నారని అన్నారు. కార్మిక హక్కులను.. సౌకర్యాలను కలంపోటుతో నిర్వీర్యం చేశాడని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను కార్మిక వర్గం అర్థం చేసుకొని సమరశీల ఉద్యమాలను నిర్వహించాలని అన్నారు. కార్మికు ఉద్యమాలకు జాతీయ సంఘాలు వెన్నుపోటు పొడిచి కార్మిక ఉద్యమ చొరవపై నీళ్లు చల్లుతున్నారని వారి ఆచరణ తెలియజేస్తుందని అన్నారు . దేశ రాష్ట్ర కార్మిక వర్గం జాతీయ సంఘాల అనుసరిస్తున్న ప్రభుత్వ అనుకూల వైఖరిని చైతన్యవంతంతో అర్థం చేసుకొని వారి వైఖరిని నిరసించాలని కోరారు. కార్మిక వర్గం సంఘటితమై పోరాడినప్పుడే సౌకర్యాలు కాపాడుకోగలుగుతామని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు .పాయం వెంకన్న .పుష్ప రాజు. శాంతయ్య .ఎండి గౌస్. జరుపల సుందర్ .గురునాథం. తదితరులు పాల్గొన్నారు. ఇట్లు. విప్లవాభివందనాలతో. డి ప్రసాద్ ఐ ఎఫ్ టి యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి.

ఇట్లు. విప్లవాభివందనాలతో. డి ప్రసాద్ ఐ ఎఫ్ టి యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి. సమావేశం ఈరోజు టేకులపల్లి లో జిల్లా అధ్యక్షులు అర్ . మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి డి ప్రసాద్ మాట్లాడుతూ కార్మిక వర్గంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఏకం కావాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ రంగ సంస్థలను నరేంద్ర మోడీ తన మిత్రులకు తాకట్టు పెడుతున్నారని ..దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టుతున్నారని అన్నారు. కార్మిక హక్కులను.. సౌకర్యాలను కలంపోటుతో నిర్వీర్యం చేశాడని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను కార్మిక వర్గం అర్థం చేసుకొని సమరశీల ఉద్యమాలను నిర్వహించాలని అన్నారు. కార్మికు ఉద్యమాలకు జాతీయ సంఘాలు వెన్నుపోటు పొడిచి కార్మిక ఉద్యమ చొరవపై నీళ్లు చల్లుతున్నారని వారి ఆచరణ తెలియజేస్తుందని అన్నారు . దేశ రాష్ట్ర కార్మిక వర్గం జాతీయ సంఘాల అనుసరిస్తున్న ప్రభుత్వ అనుకూల వైఖరిని చైతన్యవంతంతో అర్థం చేసుకొని వారి వైఖరిని నిరసించాలని కోరారు. కార్మిక వర్గం సంఘటితమై పోరాడినప్పుడే సౌకర్యాలు కాపాడుకోగలుగుతామని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు .పాయం వెంకన్న .పుష్ప రాజు. శాంతయ్య .ఎండి గౌస్. జరుపల సుందర్ .గురునాథం. తదితరులు పాల్గొన్నారు. ఇట్లు. విప్లవాభివందనాలతో. డి ప్రసాద్ ఐ ఎఫ్ టి యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి.



# ఫ్రీ మెడికల్ హెల్త్ క్యాంప్

- లక్ష్మీ హెల్త్ కేర్ హాస్పిటల్
- మాజీ కార్పొరేటర్ ముద్దాగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్





**ఎల్బీనగర్** బి.యన్.రెడ్డి డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ కమ్యూనిటీ హాల్ లో లక్ష్మీ హెల్త్ కేర్ ఆస్పటల్ వారి ఆధ్వర్యంలో ఫ్రీ మెడికల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ హాజరైనారు వారికి ఘన స్వాగతం పలికి షాల్వ, పూల బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలు ఈ ఉచిత వైద్యని సద్వినియోగించుకోవాలన్నారు. పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఎంచుకున్నందుకు లక్ష్మీ హెల్త్ కేర్ హాస్పిటల్ యజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్వేత,ప్రసాద్,అభినయ్, సౌజన్య,దిలీప్,సృజన, లలిత,నరేష్, పరందస్వామి,ప్రశాంత్ గౌడ్,సరస్వతి,స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో దొంగల హల్ చల్

- ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో భారీ-చోరీ
- చేతివాటం చూపించిన దొంగల ముఠా!!
- నిర్మానుష్యమైన ఇల్లులే వారి టార్గెట్.



ఇల్లందు పట్టణంలోనీ కోర్టు ఏరియా సమీపంలో ఉండేటువంటి ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో ఆదివారం తెల్లవారుజామున దొంగతనం జరగ బడింది. ఆ సమయంలో ఇంటి యజమానులు దూర ప్రయాణాలకు వెళ్లినట్లు సమాచారం. ఆ ఇంటి యజమాని తిరుగు ప్రయాణంలో ఆదివారం తెల్లవారుజామున ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపులు, మరియు ఇంటి లోపల ఉన్న బీరువాను పగలగొట్టి ఉండడం గమనించి దొంగతనం జరిగిందంటూ పోలీస్ వారికి సమాచారం అందించడం జరిగింది. హుటాహుటిన పోలీసు వారు సంఘటన స్థలికి చేరుకొని విచారణ చేయగా బీరువాలో ఉన్నటువంటి తులం బంగారం,ఐదు తులాల వెండి, నగదు అపహరణకు గురైనట్లు తెలియపరచడం జరిగింది. వెంటనే పోలీసులు వారి క్రైమ్ డిపార్ట్మెంట్ తో విచారణ చేపట్టసాగారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com